**Government Degree College, Uravakonda**

**Anantapuramu**

www.gdcuravakonda.ac.in

Email: gdc.uravakonda@gmail.com

# Campus Chronicles

**MONTHLY COLLEGE MAGAZINE**


**April-2023** **Vol. II, Issue -16**

## Editorial Board

Chief Editor : Dr G. Ramakrishna, Principal
Associate Editor : Smt. N.K. Arunajyothi, Vice-Principal
Editorial Board Members : Dr. K.M. Rajesh, IQAC Coordinator
Dr. B. Venkata Ramudu, Lecturer in Statistics
Sri. S. Narayana Swamy. Lecturer in English
Dr. K Hanumantha Reddy, CF Lecturer in English
A Kavitha, III B.Com CA
K Damodhar, III BA EHP
D. Jyothi, III BSC BZC


| S.No | Date | Name of the Activity | Page No. |
|---|---|---|---|
| 01 | 01-04-2023 | NSS volunteers participated in National Integration camp | 3-5 |
| 02 | 14-04-2023 | Celebrated Dr.B.R.Ambedkar Jayanthi | 6 |
| 03 | 17-04-2023 | Awareness programme programme on Fire Accidents | 7-8 |
| 04 | 18-04-2023 | Observed World Heritage day | 9 |
| 05 | 21-04-2023 | Zonal review meeting held at Sri Padmavathi mahila viswavidyalayam, Tirupati | 10 |
| 06 | 25-04-2023 | Distributed study materials | 11-12 |
| 07 | 25-04-2023 | Staff meeting on SSR daft copy preparation | 13 |
| 08 | 26-04-2023 | Staff meeting on RJD visit | 14 |
| 09 | 28-04-2023 | NSS volunteers participated in Sri Lakshmi Narasimha Swamy temple, Penna Ahobilam Hundi counting | 15-16 |

**Principal Message:**



**Dr. G. Ramakrishna, Principal**

This monthly college magazine "Campus Chronicles" of Govt. Degree College, Uravakonda covers all the curricular and co-curricular activities under taken by the college during the month of March, 2023. This Magazine reveals all the educational activities which are aimed to reach our college aim and objectives. These activities are very much helpful to attain our college Motto of "Sradhavan Labhathe Gnanam". Hence I appreciate efforts of faculty and students in conducting these activities. These activities are very much helpful to our students for their overall develop.

## 1. NSS Volunteers participated in National Integration camp 01-04-2023

GDC Uravakonda NSS Unit I & II student's volunteers participated in National Integration Camp.





# సమాజహితం.. సాంస్కృతిక చైతన్యం



జాతీయ సమైక్యత శిబిరంలో ఎస్కేయూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

**ఎస్కేయూ, హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే:** విద్యాభ్యాసానికి ఆటంకం లేకుండా విద్యార్థులు సంఘసేవ చేసే అవకాశాలున్నాయి. నాయకత్వ లక్షణాలు పెంపొందించడం, సమాజసేవా కార్యక్రమాల్లో పాల్గొనేలా చేయడం, మన సంస్కృతి, సంప్రదాయాలు ఇతర ప్రాంతాలవారికి తెలియ

### జాతీయస్థాయిలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు బహుమతులు

జేయడం తదితర ఉద్దేశాలతో కళాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) బృందాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు స్వచ్ఛందంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా చేరే అవకాశం ఉంది. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో సుమారు 120 ఎన్ఎస్ఎస్ యూనిట్లున్నాయి. అందులోని వాలంటీర్లు శుభ్రత కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా వివిధ రంగాల్లో రాణిస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో జరిగే ఎన్ఎస్ఎస్ శిబిరాల్లో పాల్గొని మన రాష్ట్రం, మన ప్రాంతం గొప్పతనాన్ని చాటుకుంటున్నారు. ఇటీవల బెంగళూరులో వారం రోజుల పాటు జాతీయ సమైక్యత శిబిరం నిర్వహించారు. 12 విశ్వవిద్యాలయాల నుంచి ఎన్ఎస్ఎస్ బృందాలు పాల్గొన్నాయి. మన రాష్ట్రం నుంచి ఎస్కేయూ ఎన్ఎస్ఎస్ బృందం పాల్గొనడం విశేషం. ఈ శిబిరంలో బృంద నృత్యంలో ఎస్కేయూ విద్యార్థి బృందానికి ప్రథమ, నాటిక ప్రదర్శనలో తృతీయ బహుమతి లభించింది. గ్రామీణ ప్రాంత వాతావరణానికి వివరిస్తూ నృత్యరూప ప్రదర్శన చేశారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ లఘునాటిక ప్రదర్శించారు. వీటికీ బహుమతులు వచ్చాయి.

### 10 మందితో బృందం

ఎస్కేయూ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన వాలంటీర్ల బృందం జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొంది. ఈ బృందంలో 10 మంది సభ్యులు ఉన్నారు. బృందానికి కళ్యాణదుర్గం డిగ్రీ కళాశాల అధ్యాపకుడు కాంతారావు నాయకత్వం వహించారు. ఈ బృందంలో అఫ్రోజ్ (ఎస్కేయూ), ఉదయ్ కుమార్ (ఎస్కేయూ), సందీప్ (ఎస్కేయూ), సాయికుమార్ (ఎస్ఎస్‌బీఎన్, అనంతపురం), సరిత (ఉరవకొండ), భావన (ఎస్‌డీజీఎస్, హిందూపురం), భార్గవి (బాలయేసు, హిందూపురం), నరేష్ (సప్తగిరి, హిందూపురం), మోహన్ (బుక్కపట్నం), సుస్మిత (పెనుకొండ) పాల్గొన్నారు.

### ఇతరుల భావాలు తెలుసుకున్నాం

ఎస్కేయూ ఫార్మసీ కళాశాలలో బీఫార్మసీ చేస్తున్నాను. జాతీయ సమైక్యత శిబిరంలో ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నాను. ఇతర రాష్ట్రాల నుంచి 200 మంది విద్యార్థులు వచ్చారు. వారి మనోభావాలు తెలుసుకున్నాను. డిజిటల్ ఇండియాకు విద్యార్థుల సహకారం అవసరమని గుర్తించాం. ... అవగాహన కలిగిస్తూ లఘునాటిక ప్రదర్శించాం. ఈ

### ఇతర సంప్రదాయాలు తెలిశాయి

ఎస్కేయూ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతున్నాను. బృందనృత్యంలో ప్రథమ, లఘునాటికలో తృతీయ బహుమతి లభించాయి. ఒక్కోరోజు ఒక కొత్త అంశాన్ని తెలుసుకున్నాం. వ్యర్థాలు తిరిగి ఎలా ఉపయోగించుకోవచ్చో తెలుసుకున్నాం. ఇతర ప్రాంతాల సంస్కృతి, సంప్రదాయాలు తెలిశాయి.

### ఎన్నో అంశాలపై అవగాహన

హిందూపురం బాలయేసు కళాశాలలో బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్నా. సాంస్కృతిక కార్యక్రమాల్లో తృతీయ, సంప్రదాయ నృత్యంలో ప్రథమ బహుమతి అందుకున్నా. పరిసరాల పరిశుభ్రత, మొక్కల పెంపకం, బాలికల చదువు, బాల్యవివాహాల నివారణపై అవగాహన కలిగింది. బాగా చదివి ఉన్నతంగా స్థిరపడి సేవా కార్యక్రమాలు చేయాలనే లక్ష్యం పెట్టుకున్నా.

-భార్గవి, బాలయేసు కళాశాల, హిందూపురం




జాతీయ సమైక్యత శిబిరంలో ఎస్కేయూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

**ఆదివారం 02 ఏప్రిల్ 2023**

# జాతీయ సమగ్రత శిబిరంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

**-అభినందించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ**



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ

**ఉవరకొండ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** దక్షిణ భారత దేశంలోని కర్నాటకలో రాష్ట్రం బెంగళూరు గదగ్‌లో నిర్వహించిన జాతీయ సమగ్రత శిబిరంలో పాల్గొని వివిధ అంశాల్లో ప్రతిభ కరబర్చిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ అభినందించారు. ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన సుచరిత సాంస్కృతిక కార్యక్రమాల్లో చేసిన కూచిపూడి నృత్యం అందరినీ విశేషంగా ఆకట్టుకోగా, సరిత, ఖాధర్ అనే విద్యార్థులు లఘునాటికలో పాల్గొని ప్రశంసలందుకోవడంతోపాటు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు సాధించిన క్రమంలో స్థానిక కళాశాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో వారిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ మాట్లాడుతూ ప్రచీన కళలను కాపాడుకుంటూ భిన్న స ంస్కృతిగల మన దేశంలో ప్రతిఒక్కరూ జాతీయ సమైఖ్యత, సమగ్రతకు ప్రతి విద్యార్థి నడుం బిగించాలని పిలుపునిచ్చారు. పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థులు మరిన్ని సామాజికన కార్యక్రమాల్లో పాల్గొని కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా॥బి.వెంకటరాముడు, ఎన్.ఎ.అల్తాఫ్, అధ్యాపకులు డా॥కె.హనుమంతరెడ్డి, శివప్రసాద్, బి.రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ స్థాయిలో పాల్గొన్న ఉరవకొండ NSS విద్యార్థులు

బెంగళూరు, గదగ్‌లలో నిర్వహించిన జాతీయ సమగ్రత శిబిరంలో ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల NSS విద్యార్థులు పాల్గొన్నారు. శిబిరంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో సుచరిత కూచిపూడి నాట్యం విశేషంగా ఆకట్టుకుంది. సరిత, ఖాదర్ అనే విద్యార్థులు జాతీయ సమాఖ్యత కొరకు నిర్వహించిన లఘు నాటకాలలో పాల్గొని ప్రశంసలందుకున్నారు. ఉరవకొండకు వచ్చిన వారిని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు.

03:30 pm,1st Apr 2023

**2. Celebrated Dr.B.R.Ambedkar Jayanthi** **14-04-2023**

As part of Academic year, organized an awareness programme and Celebrated Dr. B.R. Ambedkar Jayanthi, with all the staff members and Students






**3. Awareness programme programme on Fire Accidents** **17-04-2023**

As part of Academic year, organized an awareness programme **on** Fire Accidents on 17-04-2023, Fire Department Participated.









# అప్రమత్తతతోనే అగ్నిప్రమాదాల నివారణ..!

**-విపత్తు నివారణ అగ్నిమాపకశాఖ అధికారి ఎ.భీమలింగయ్య**

**-ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు అవగాహన**



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపకశాఖ అధికారి ఎ.భీమలింగయ్య

**ఉరవకొండ, ఏప్రిల్ 17 ప్రభాత వార్త** : అప్రమత్తతతోనే అగ్నిప్రమాదాల నివారణ సాధ్యమని విపత్తు నివారణ, అగ్నిమాపకశాఖ అధికారి ఎ.భీమలింగయ్య అన్నారు. ఈనెల 14వ తేదీ నుండి ప్రారంభమైన అగ్నివమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో అగ్నిప్రమాద నివారణ దినోత్సవంను పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు విపత్తు నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపకశాఖ అధికారి ఎ.భీమలింగయ్య మాట్లాడుతూ గ్యాస్ సిలెండర్, విద్యుత్ ప్రమాదాలు జరినపుడు వాటిని నివారించడానికి వినియోగించే వివిధ యంత్ర పరికరాలను ప్రదర్శించి వినియోగ పద్దతులను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్.కె.అరుణజ్యోతి, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా॥కె.యం.రాజేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా॥బి.వెంకటరాముడు, ఎన్.ఎ.అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు

**4. World Heritage day** **18-04-2023**

As per the Academic activity Department of NSS students participated World Heritage Day on 17-04-2023




6 వార్త

## వారసత్వ కట్టడాల సంరక్షణ బాధ్యత యువతదే..!

-ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ



కార్యక్రమంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ

ఉరవకొండ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త : భారతదేశానికి ఘనమైన వారసత్వ సంపద ఉందని వాటి సంరక్షణ బాధ్యత యువతదేనని ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం చరిత్ర విభాగాధిపతి డా॥కరణం సుధాకర్ ఆధ్వర్యంలో ప్రపంచ వారసత్వ దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ మాట్లాడుతూ ఏ దేశానికి లేని సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు, వాటిని ప్రతిబింబింపజేసే అనేక కట్టడాలు మన సొంతమన్నారు. వీటితోపాటు ప్రకృతిపరమైన అనేక ప్రవేశాలు ఉన్నాయని తెలిపారు. ఇంతటి విశిష్టత ఉన్న వాటిని సంరక్షిస్తూ వాటి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాల్సిన అవసరం, ఆవశ్యకత ఉందన్నారు. కరణం సుధాకర్ మాట్లాడుతూ ప్రాంతీయస్థాయి చరిత్ర, కళలు, సంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేయాలని విద్యార్థులకు సూచించారు. బూదగవిలోవున్న రాతి చిత్రాలు ఉరవకొండ ప్రాంత చారిత్రక నేపథ్యాన్ని వేల సంవత్సరాల వెనుకకు తీసుకెళ్తాయని ఇలాంటి చారిత్రక ప్రదేశ సంరక్షణ చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. అధ్యాపకులు సిరాజ్ ఆలీఖాన్, శివశంకర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో లేపాక్షి ప్రపంచ వారసత్వ సంపద జాబితాలో చేరుతుందని అన్నారు. మన వారసత్వ సంపదపట్ల ముందు చూపుతో మెరుగైన సంరక్షణ చర్యలు ప్రభుత్వం, ప్రాంతీయ సంస్థలు, ప్రజలు చేపట్టాలని సూచించారు.

**5. Zonal review meeting held at Sri Padmavathi mahila 21-04-2023.**

As per CCE instructions attended zonal review meeting with CCE, Vijayawada held at Sri Padmavathi Women's University, Tirupati.





**6. Distributed study materials** **25-04-2023**

The Department of English Distributed study materials to all the students, in this programme students are actively involved in Programme, on 25-04-2023.






# ఆంగ్లంపై పట్టు సాధించాలి



విద్యార్థులకు ఆంగ్లం ప్రతులు అందిస్తున్న అధ్యాపకులు

**ఉరవకొండ, న్యూస్‌టుడే:** పోటీ ప్రపంచంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకునేందుకు డిగ్రీతో పాటు ఆంగ్లంపై పట్టు సాధించాలని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉపప్రిన్సిపల్ అరుణజ్యోతి, ఐక్యూఏసీ సమన్వయకర్త కేఎం రాజేష్, నాక్ సమన్వయకర్త డా. హనుమంతురెడ్డి సూచించారు. కళాశాలలో మంగళవారం విద్యార్థులకు ఆంగ్ల ప్రతులు పంపిణీ చేశారు. ఇంటర్న్‌షిప్‌ల ద్వారా వ్యక్తిగత వికాసాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు చంద్రశేఖర్‌రెడ్డి, శివప్రకాష్, రామాంజనేయులు, సీతారామ్‌గుప్తా పాల్గొన్నారు.

# ద్వితీయ సెమిస్టర్ విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ

**-మంచి స్థాయికి ఎదగాలని పిలునిచ్చిన ప్రిన్సిపాల్, అధ్యాపకులు**




విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులకు కళాశాల ఆంగ్ల విభాగం సోమవారం ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేసింది. కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ ఎస్.కె.అరుణజ్యోతి అధ్యక్షత వహించి మాట్లాడుతూ పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఉచితంగా స్టడీ మెటీరియల్ ఇవ్వడం అభినందనీయమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యాభోదనలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తెచ్చామని ప్రయోగాత్మక అధ్యాయన విధానాలను పాటిస్తున్నామన్నారు, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా॥కె.యం.రాజేష్ మాట్లాడుతూ కళాశాలలోని మౌళిక వసుతులను సక్రమంగా ఉపయోగించుకొని నైపుణ్యాభివృద్ధి చేసుకొని పోటీ ప్రపంచంలో మంచిస్థాయికి ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. నాక్ కో ఆర్డినేటర్ డా॥కె.హనుమంతరెడ్డి మాట్లాడుతూ జాతీయ విద్యా విధానంలో భాగంగా విద్యార్థులకు కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్‌ల ద్వారా వ్యక్తిగత వికాసం, ఉద్యోగ సమపార్జనపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అకాడమిక్ కో ఆర్డినేటర్ డా॥కె.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల అందించే స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని మంచి మార్కులు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి.శివప్రసాద్, బి.రామాంజినేయులు, యు.సీతారామగుప్త తదితరులు పాల్గొన్నారు.

**7. Staff meeting on SSR daft copy preparation** **25-04-2023**


As per Principal instructions Conducted Staff Meeting, on SSR Daft Capy Preparation.



**8. Staff meeting on RJD visit** **26-04-2023**

Initiating the discussion, The RJD, Kadapa Dr. D. Nagalinga Reddy explained various reforms introduced by Govt. of A.P. to strengthen the Higher Education sector. He also explained sincere endeavours of our Hon'ble Commissioner and C.C.E. officials to enhance student's strength and improve Learning Resources especially on TLP App, he instructed the staff to follow App Scrupulous as it indicates accountability.






9. **NSS volunteers participated in Sri Lakshmi Narasimha Swamy temple, Penna Ahobilam Hundi counting on 28-04-2023**

.

GDC Uravakonda NSS Unit I & II student's volunteers participated in Sri Lakshmi Narasimha Swamy temple, Penna Ahobilam Hundi counting on 28-04-2023







# శ్రీవారి హుండీ లెక్కింపులో పాల్గొన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

## -అభినందించిన ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ

ఉరవకొండ, ఏప్రిల్ 28 **ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెన్నహోబిళం శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో శుక్రవారం జరిగిన హుండీ లెక్కింపులో ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 20 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి. రామకృష్ణ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు విరివిగా పాల్గొనాలని సమాజసేవ ఎంతో తృప్తిని ఇస్తుందని, మానసిక ప్రశాంతతను కలుగజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా॥బి.వెంకటరాముడు, ఎన్.ఎ.అల్తాఫ్, అధ్యాపకులు సీతారామ్‌గుప్త పాల్గొన్నారు.



హుండీ లెక్కిస్తున్నఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

**THE END**